క్లుప్తంగా

పీఎస్ఆర్ ట్రస్ట్ ఆర్థిక తోడ్పాటు

తిరుమలాయపాలెం: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆదివారం ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, కాంగ్రెస్ నాయకులు అరవిందరెడ్డి, రవికుమార్, రాజశేఖర్, కిరణ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

కామేపల్లి: మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ధనియాకుల హన్మంతరావులతో పాటు జగన్నాథరెడ్డి, లక్ష్మయ్య, అనురాధ పాల్గొన్నారు.

సన్మానం



మురళీకృష్ణను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

ఖమ్మం సహకారనగర్: ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని జిల్లాలోని ముదిగొండ జెడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ అవధానుల మురళీకృష్ణ అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం విజయవాడలో తనకు సన్మానం లభించినట్లు మురళీకృష్ణ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి 218 నామినేషన్లు రాగా అందులో రాష్ట్రం నుంచి 68 నామినేషన్లు వచ్చాయని, స్క్రూట్నీ అనంతరం 46 మందిని ఎంపిక చేస్తే అందులో రాష్ట్రం నుంచి మురళీకృష్ణ ఒక్కరే ఎంపికైనట్లు తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ఉపాధ్యాయ పురస్కారాన్ని సంఘం అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పురుషోత్తమ శర్మ అందించి సన్మానించారన్నారు.

నివాళి..

తిరుమలాయపాలెం: మండంలోని కొక్కిరేణి మాజీ ఉపసర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ తండ్రి సిరిగద్దె ముత్తయ్య ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందారు. ఈమేరకు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, టీడీపీ జిల్లా నాయకుడు కొండబాల కరుణాకర్, కాంగ్రెస్ నాయకుడు మందడి ఇజ్రాయిల్, మాజీ ఎంపీపీలు బోడా మంగీలాల్, కొప్పుల అశోక్, బత్తుల రవికుమార్, గుగ్గిళ్ల అంబేద్కర్, లింగయ్య, చీమ లక్ష్మయ్య, కర్నాటి శ్రీను, తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాగా, ఈనెల 5న ముత్తయ్య భార్య రాజమ్మ అనారోగ్యంతో మృతిచెందగా.. పది రోజుల వ్యవధిలోనే ముత్తయ్య కూడా మృతిచెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

నగరంలో సినిమాలు

తిరుమల	కిష్కిందాపురి
వినోద	కొత్త లోక, డెమాన్‌స్లాయర్
సాయిరాం	డెమాన్‌స్లాయర్, కొత్తలోక
ఆదిత్య	మిరాయ్
శ్రీనివాస	లిటిల్ హార్ట్స్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	32	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	16	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	30	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	46	తోటకూర	4
దొండ	46		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	56		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	3
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		40
చామగడ్డ	30	పుదీన	1
క్యారెట్	40		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	



మోటాపురంలో కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఏపీఓ

పనికి రాకున్నా వేరే వారితో ఫొటో తీయించి మస్టర్ వేయడం కుదరదు.. ఇక నుంచి ప్రతీ కూలీకి పని కావాలంటే ఈ–కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాల్సిందే.. లేకుంటే పనికి వచ్చే అవకాశం లేదు. ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొత్త విధానం అమల్లోకి తీసుకొచ్చింది. దీంతో పాలేరు డివిజన్‌లో కూలీల ఈ–కేవైసీని నెలాఖరులోగా చేసే పనిలో క్షేత్ర సహాయకులు బిజీగా ఉన్నారు.

ఉపాధి రూల్ మారింది..

కూలీలకు ఈ–కేవైసీ తప్పనిసరి చేసిన కేంద్రం
- నకిలీ హాజరుకు చెక్ పెట్టేలా చర్యలు
- నెలాఖరులోగా పూర్తయ్యేలా కార్యాచరణ
- ప్రతీ కూలీ వద్దకు వెళ్తున్న క్షేత్ర సహాయకులు

నేలకొండపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నకిలీ హాజరుకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కూలీలు తమ ఆధార్ కార్డులను జాబ్ కార్డులతో ఈ నెలాఖరు కల్లా లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. లేకుంటే అక్టోబర్‌లో పని కల్పించేది లేదని అధికారులు చెబుతున్నారు. ఈ–కేవైసీ లేకుంటే పనికి వెళ్లినా కూలీ డబ్బులు అందే అవకాశం లేదు. దీంతో క్షేత్ర సహాయకులు గ్రామాల్లో ప్రతీ ఇంటికి వెళ్లడంతో పాటు పనుల వద్దకు వెళ్లి మరీ కార్యక్రమాన్ని పూర్తిచేసే పనిలో పడ్డారు.

పకడ్బందీగా హాజరు..

ఉపాధి హామీ పథకం పనులకు వస్తున్న కూలీల హాజరును నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. కానీ కొందరు వేరే వ్యక్తుల ఫొటోలు తీయించి పనులకు రాకున్నా వచ్చినట్లు, అంతా సక్రమంగానే ఉన్నట్లు యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఇలా చేయడంతో కొన్ని గ్రామాల్లో ఘర్షణలు కూడా జరిగాయి. ఈ విషయాలు బయటపడడంతో నకిలీ మరకను తొలగించేందుకు కేంద్రం కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చి ఈకేవైసీని తప్పనిసరి చేసింది. ప్రతి రోజు పనికి వచ్చిన కూలీ ఫొటో తీసి అప్‌లోడ్ చేశాక నాలుగు గంటల తర్వాత కూడా మరోమారు ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తారు. ఒకే వ్యక్తి రెండు ఫొటోల్లో ఉంటేనే కూలీ డబ్బులు వస్తాయి. లేదంటే డబ్బులు ఆగినట్టే. ఈ విధానంపై సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఇది పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తే నకిలీ హాజరుకు అవకాశం ఉండదని, వేతనాల చెల్లింపుల్లోనూ న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈ–కేవైసీ ప్రక్రియ ఇలా..

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం కింద ఈ–కేవైసీ ప్రక్రియను విస్తృతంగా చేపట్టారు. జాబ్‌కార్డు హోల్డర్ ఎన్ఎంఎంఎస్ మొబైల్ యాప్, ఫేస్‌యార్డీ యాప్ ద్వారా ఈ–కేవైసీ చేయించుకోవాలి. ఇంటర్‌నెట్ సిగ్నల్ ఉన్న ప్రదేశంలో మంచి వెలుతురులో ఫొటోలు తీయించుకోవాలి. స్థానిక ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, మేట్‌లు ప్రక్రియను పర్యవేక్షించాలి. నేలకొండపల్లి మండలంలోని 12 వేల జాబ్‌కార్డులలో 20,319 మంది కూలీలు ఉన్నారు. వీరంతా ఈ–కేవైసీ చేయించుకుంటేనే పని కల్పిస్తారు. లేకుంటే పనికి వచ్చే అవకాశం కోల్పోతారు.



కూలీకి ఈ–కేవైసీ చేస్తున్న ఏపీఓ సునీత

ఈ–కేవైసీ తప్పనిసరి..



ఉపాధి హామీ పథకానికి వచ్చే కూలీలకు ఈ–కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి. ప్రతీ కూలీ వద్దకు వెళ్లి క్షేత్ర సహాయకులు ఈ–కేవైసీ చేస్తారు. ఈ సమయాన ప్రతీ కూలీ క్షేత్రసహాయకులకు సహకరించి విజయవంతం చేయాలి.

– ఆర్.సునీత, ఈజీఎస్ ఏపీఓ

పూర్తి కావొచ్చింది..



జాబ్ కార్డు కలిగిన ప్రతీ కూలీకి ఈ–కేవైసీ చేయించే ప్రక్రియ గ్రామంలో ప్రారంభించారు. దాదాపుగా పూర్తి కావొచ్చింది. దీనిపై కూలీలకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాం. అందరూ సహకరిస్తున్నారు.

– తిగుళ్ల భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్, కోనాయిగూడెం

బాల్యవివాహాలు ఎప్పటికీ జరపనివ్వం

ఖమ్మం మామిళ్లగూడెం: బాల్య వివాహాలను ఎప్పటికీ జరపనీయమని ప్రముఖ హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాధికారులు పునరుద్ఘాటన చేశారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యాన వారాంతపు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఖమ్మంలోని ప్రముఖ దేవాలయాలతో పాటు చర్చి, మసీదుల్లో ఆధ్యాత్మిక గురువులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం వైరా రోడ్‌లో గల ప్రముఖ చర్చిలో ఫాదర్ సురేష్ సారథ్యాన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ.. బాల్య వివాహం నేరమని, ఇది పిల్లల ఆరోగ్యం, విద్య, రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, సభ్యులు రాందాస్, భాస్కర్, రవీంద్ర, రవిచంద్ర పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మతాధికారులు

ఆరోగ్యమే మహాభాగ్యం

ఖమ్మంరూరల్: ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో జరిగిన ఆరోగ్య సదస్సును ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరోగ్యం తర్వాతే ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం అన్నారు.అనంతరం ప్రకృతి వైద్య నిపుణులు కే.వై.రాంచంద్రరావు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నినాదాలు చేస్తున్న నూతన అధ్యక్ష, కార్యదర్శులు

ఖమ్మంమయూరిసెంటర్: డీవైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కూచిపూడి నరేష్, రావులపాటి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 27 మందితో డివిజన్ కమిటీని, 12 మంది ఆఫీస్ బేరర్లల ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల రమేష్, బొడ్డు మధులు తెలిపారు. వీరితో పాటు డివిజన్ ఉపాధ్యక్షులుగా యర్రా సాయి, యాట రాజేష్, దొంతేబోయిన వినోద్, షేక్.షరీఫ్, పొట్ల హర్షవర్ధన్, సహాయ కార్యదర్శులుగా ఎండీ.రెహమాన్, కొర్లపాటి రాజేష్, బుద్ధి సాయి, డివిజన్ కమిటీ సభ్యులుగా ఎండీ.పాషా, ధన్వన్ భిక్షం, దాసరి గణేష్, వడానపు ఉపేందర్, దాసరి వాసుదేవరాజ్, సల మహేష్, భూమా మల్లిఖార్జున్, బత్తుల లక్ష్మణ్, షేక్.అబ్దుల్, దొంతు గణేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

నూతన మత్స్య సొసైటీ ఏర్పాటు



చెరువు వద్ద మత్స్యకారుల సందడి


నేలకొండపల్లి: మండలంలోని అప్పలనరసింహాపురం మత్స్యపారిశ్రామిక సంఘం నూతనంగా ఏర్పాటు చేశారు. గ్రామంలోని చెరువుకు సొసైటీ ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి సహకరించాలని గత ఐదేళ్లుగా పోరాటం చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం మత్స్యశాఖ గుర్తించి గ్రామానికి చెందిన 64 మందికి సభ్యత్వం అందించి కొత్తగా సొసైటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మత్స్యకారులు చెరువు వద్ద ఆటపాటలతో సందడి చేశారు. మహిళలు బోనాలు ఎత్తుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి సొసైటీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు తోట వీరభద్రయ్య, శీలం వెంకటేశ్వర్లు, శీలం వెంకటనర్సయ్య, కోటేశ్వరరావు, బొమ్మకంటి చలమయ్య, చిన్నా, శీలం శ్రీనివాసరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కందాల పర్యటన

నేలకొండపల్లి: పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాల ఉపేందర్‌రెడ్డి ఆదివారం మండలంలోని పైనంపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించి వారి యోగక్షేమాలుఅడిగి తెలుసుకున్నారు. పలు శుభకార్యాల వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక రైతులతో యూరియా కొరత సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, నాయకులు కమదన ప్రవీణ్, శాఖమూరి సతీష్, రేణుబాబు, నరసింహారావు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల సాధనకు నిరాహార దీక్ష

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 26న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తితో బీసీల కోసం ఖమ్మంలో ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీల భవిష్యత్ తరాల కోసం అటో ఇటో తేల్చుకోవాలిన సమయం ఆసన్నమైందని, ఈ పోరాటానికి అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ.. పోరాటానికి మద్దతుగా అన్ని జిల్లాల నుంచి సంఘం నాయకులను సమీకరిస్తాన్నారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షుడు తేలూరి రమేష్, ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శివ నాగేశ్వరరావు, ఖమ్మం పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి, కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మూడేపల్లి వెంకటాచారి, అమృతం మల్లికార్జున, కూరపాటి సతీష్, బొల్లికొండ వెంకన్న, రేగళ్ల సీతారాములు, ఉపేందర్, గడ్డం భాను కృష్ణమూర్తి, కమర్తపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే..

తిరుమలాయపాలెం: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యునిస్టుల ఆధ్వర్యంలో సాగిన పోరాటంలో నాలుగువేల గ్రామాలను విముక్తి చేసి గ్రామ రాజ్యాలు స్థాపించారని, నాలుగు లక్షల ఎకరాలను పేదలకు భూమి పంచారని దొరలపై దండిత్తి ఆత్మగౌరవాన్ని చాటిన మహోత్తర పోరాటమన్నారు. అలాంటి వీరోచిత పోరాటంలో పాల్గొనని వారు ఈరోజు మేము వారసులమని చెప్పుకోవడం సిగ్గుచేటని, ఏనాడు బీజేపీ గానీ దాని అనుబంధ సంస్థలు ఉద్యమంలో పాల్గొనలేదని, ఈ పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా అభివర్ణించటం దారుణమన్నారు. ఆనాడు సాయిధ పోరాటంలో ముగ్ధం మొహిద్దిన్ షోయబుల్లాఖాన్ అనేక మంది ముస్లిం యోధులు పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ నెల 17న వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ ఖమ్మం భక్తురామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని, ఈ సభకు ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ పాల్గొంటున్నారని, పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌డీ బసీరుద్దీన్, మండల కార్యదర్శి శ్రీను, నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, వీరన్న, బింగి రమేష్, బండారి సైదులు, వెంకన్న, వెంకటేష్, రావుల విజయ్‌పాల్‌రెడ్డి, దొండేటి నిర్మల్‌రావు, గాదె వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

మానవతా విలువలపై ఆధ్యాత్మిక కార్యక్రమం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో స్ఫూర్తి కుటుంబం తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యాన 'ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్'ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 'మానవతా రక్షతి రక్షిత 'నినాదంతో మానవతా సమాజ స్థాపన లక్ష్యంగా ఏర్పాటైన ఈ ట్రస్ట్ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా.. అందులో భాగంగా ఆదివారం ఖమ్మంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాల బాలికల్లో మానవతా విలువలను, మంచి అలవాట్లను బాల్యం నుంచే అలవర్చాలని తెలిపారు. అనంతరం శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు మనిషి, మానవ సమాజంపై రచించిన గ్రంథాలను ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మానవ జాతికి అందించడం అభినందనీయమని తంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మనిషి, మనసు, జీవితం, కుటుంబం, సమాజం, నేటి బాలల పట్ల కుటుంబ సమాజ బాధ్యత, ప్రాక్టికల్ ఫిలాసఫీ, రిలీజియస్ హ్యూమానిటీ అనే అంశాలపై పలువురు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో వైద్య విభాగం డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ రామారావు, ట్రస్ట్ సభ్యులు రాధాకృష్ణ, విక్రమ్, సురేష్, రవీంద్రబాబు, డాక్టర్ విమల, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్, వెంకటేశ్వరరావు, ఎస్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న నిర్వాహకులు, అతిథులు

ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించాలని, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు ఆవుల నాగేశ్వరరావు కోరారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శ్రీనివాస్‌నగర్‌కు చెందిన టైలరింగ్ వర్కర్స్‌కు 303, 304 సర్వే నంబర్లలో 108 మందికి అప్పటి అర్బన్ ఎమ్మార్వో పట్టాలు ఇచ్చారని, అట్టి స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడానికి ఎలక్ట్రిసిటీ, రోడ్లు, వాటర్ సౌకర్యం లేకపోవడం వల్ల కొంత ఆలస్యమైందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఎంతో ఖర్చు చేసి 30 ఇళ్లు, 80 బేస్మెంట్లు నిర్మించుకున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలకు ఎటువంటి సంబంధంలేని కొంతమంది అర్ధరాత్రి సమయాన వాటిని కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీహెచ్.ఎం సుశీల, వి.నరసింహారావు, రచ్చ రామారావు, ఎం.ఎస్ కుమార్, కళావతి, వి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

నేలకొండపల్లి: స్థానిక సీపీఎం కార్యాలయంలో నూతక్కి గంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా 153 మందికి బీపీ, షుగర్ పరీక్షలు, 36 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. సరిపడా మందులను రూ.100లకే అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కార్యదర్శి కే.వీ.రెడ్డి, జి.నాగేశ్వరరావు, కొంగర నారాయణరావు, గ్రామీణ వైద్యులు నాగేశ్వరరావు, బండి పుష్పలత, వలంటీర్లు మాటూరి శేషగిరిరావు, భాస్కర్‌రావు, అబ్దుల్ నబీ, రహీం, సామాల మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

- **పండితాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం..**

కామేపల్లి: మండలంలోని పండితాపురం గ్రామంలో విజయవాడ సెంటర్ ఫర్ సైట్ ఆధ్వర్యాన ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యులు డాక్టర్ హరిప్రసాద్ తెలిపారు.

మహా ర్యాలీని జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖమ్మంలో నిర్వహించే మహా ర్యాలీని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు కోరాయి. ఆదివారం ఖమ్మం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, జార్జిరెడ్డి పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లాల ప్రధాన కార్యదర్శులు వంగూరి వెంకటేష్, ఇటకాల రామకృష్ణ, తూడుం ప్రవీణ్, గోకినపల్లి మస్తాన్, మందా సురేష్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.8200 వేల కోట్లకు పైగా బకాయిలతో కొన్ని కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు వేలాది మంది విద్యార్థుల గొంతుతో బహిరంగంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సుధాకర్, స్టాలిన్, పేరాల వెంకటేష్, శివ, వంశీ, లోకేష్, త్రినాథ్, శశాంత్, అజయ్, జార్జిరెడ్డి మాల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న పాగర్తి సుధాకర్

నేలకొండపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చెరువుమాధారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అన్ని స్థానాలలో పోటీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 17 నుంచి 15రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయి గోవిందరావు, సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా నాగసాయి, కొండా హర్షవర్ధన్, గెల్లా గిరి, గెల్లా ప్రవీణ్, నాగార్జున, తేజావత్ శ్రీనివాస్, కొండా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

మరీ ఇంత నిర్లక్ష్యమా?

ఖమ్మంరూరల్: మండలంలోని కామంచికల్ గ్రామ శివారులోని పాటివారిగూడెంలో ఇళ్ల మధ్యన వేసిన విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. స్తంభాలను గత చాలా ఏళ్ల క్రితం వేయడంతో ఇప్పుడు నాసిరకంగా మారి ఇళ్ల వైపు ఒరిగి ఎప్పుడు పడిపోతాయోనని తెలియని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో రేయింబవళ్లు కంటి మీద కునుకులేకుండా పోతోందని, విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. వెంటనే విద్యుత్ స్తంభాలను సరిచేయాలని కోరుతున్నారు.



ఇంటివైపు ఒరిగిన విద్యుత్ స్తంభాలు

ఇందిరానగర్ కాలనీలో..

ఖమ్మంఅర్బన్: నగరంలోని 10వ డివిజన్ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ హైస్కూల్ వెనక బజారులో ఉన్న విద్యుత్ స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారింది. చిన్నపిల్లలు, వృద్ధులు ఈ దారిన వెళ్తుండడంతో ప్రమాదం సంభవించే అవకాశముందని, ఒరిగిన స్తంభాన్ని తక్షణమే సరిచేసి రక్షణ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను వారు కోరుతున్నారు.



ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్తంభం